గణనాథుడికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి పూజలు

గణనాథుడికి పూజలు చేస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, సెప్టెంబర్ 12 : రెబ్బెన మండల కేంద్రంలోని ప్రగతినగర్-2 వార్డులోని శ్రీ దుర్గా భవాని గణేశ్ మండలి వద్ద గురువారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పూజలు నిర్వహించారు. అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం కమిటి సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వినాయకుడికి అదనపు కలెక్టర్ పూజలు

పూజలో అదనపు కలెక్టర్ మోతీలాల్, అంజనీపుత్ర ఎస్టేట్ నిర్వాహకులు

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 12 : జిల్లా కేంద్రంలో చున్నంబట్టివాడలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద మంచిర్యాల అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎస్ కిషన్, సదానందం తదితరులు ఉన్నారు.

ఒంటరి రైతులకూ రుణమాఫీ చేయాలి

నెన్నెల, సెప్టెంబర్ 12 : రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీలో లేనిపోని కొర్రీలు పెడుతూ రైతులను ఆగంచేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పంజాల సాగర్‌గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొందరికి రేషన్ కార్డులు లేవని, మరి కొందరికి తప్పులు ఉన్నాయని, ఇంకో కొందరికి రూ.2 లక్షలకుపైగా రుణం ఉన్నదని ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పుడు ఒంటరి రైతులకు పెద్ద చిక్కు వచ్చిందన్నారు. ఒంటరిగా ఉన్న రైతుల కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డులు కావాలని అడుగుతున్నారన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు ఆధార్ కార్డు ఉంటనే ప్రస్తుత యాప్ తీసుకుంటున్నదని తెలిపారు. ఒంటరిగా ఉన్న ఒక్కరి పేరు అప్‌లోడ్ కావడంలేదని, వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

పోచమ్మ చెరువు పరిశీలన

బెల్లంపల్లి, సెప్టెంబర్ 12 : గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువును డీసీపీ భాస్కర్ గురువారం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. శోభాయాత్ర జరిగే రూట్ మ్యాప్‌ను ముందే గుర్తించి, తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్లడించారు. నిమజ్జన ఏర్పాట్లపై ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఏసీపీ రవికుమార్, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య ఉన్నారు. అలాగే డివిజన్ పోలీసు అధికారులతో సీఐ కార్యాలయంలో డీసీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి కేసును త్వరితగతిన పరిస్కరించాలని, పెండింగ్‌లో కేసులు ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో సీఐలు అష్టలుద్దీన్, కుమారస్వామి, ఎస్ఐలు పాల్గొన్నారు.

నిమజ్జనం విజయవంతం చేయాలి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 12 : సనాతన ధర్మ పద్ధతిలో, భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి మంచిర్యాల పట్టణాధ్యక్షుడు దీపేష్ రేన్వా పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. పట్టణంలో వినాయక నిమజ్జన, శోభాయాత్రను విజయవంతం చేసేందుకు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఖండేల్వాల్ భవన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్, కోశాధికారి ముత్యాల కృష్ణ భాస్కర్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, బోయిని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అత్యవసర సమావేశం

బెల్లంపల్లి, సెప్టెంబర్ 12 : మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత అధ్యక్ష తన మున్సిపల్ మీటింగ్ హాల్‌లో గురువారం అత్యవసర సమావేశం నిర్వహించారు. నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనంలో ఒక స్టాల్‌కు డిపాజిట్ రూ.20 వేలుగా తీర్మానం చేయగా, లబ్ధిదారులు ముందుకు రాకపోవడంతో సమావేశంలో రూ.10 వేలుగా నిర్ణయించారు. ఈ నెల 16వ తేదీలోగా మున్సిపాలిటీ విధించిన షరతులతో కూడిన రూ.100 బాండ్‌తో ఒప్పందం చేసుకోవాలని, లేకపోతే వారిస్థానంలో ఇతరులకు కేటాయిస్తామని చైర్‌పర్సన్ వెల్లడించారు. కమిషనర్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఎన్నికలు

కాసిపేట, సెప్టెంబర్ 12 : కాసిపేట మండలం మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. 2024-25 ఏడాదికి స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్ ఎన్నికల చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ ఎన్నికల విధంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి, గుర్తులు కేటాయించి, బ్యాలెట్ పద్ధతిన నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పీహెచ్ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

మందమర్రి, సెప్టెంబర్ 12 : మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలోని పేకట స్థావరంపై బుధవారం రాత్రి మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడు చేశారు. రాచర్ల అనిల్ కుమార్, రాకం సంతోశ్, కలకోటి శంకర్, రాచర్ల రవికుమార్, జక్కని సత్యం, ఈగ రవికిరణ్, ఎర్రం రాజన్నలతో పాటు ఇంటి యజమాని వెంకటేశ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. రూ.8,700, ఏడు ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని, మందమర్రి ఎస్ఐకి అప్పగించామని వివరించారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

కోటపల్లి, సెప్టెంబర్ 12 : గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ముల్కల్ల సత్యనారాయణ రెడ్డి సూచించారు. కోటపల్లి మండలం జనగామలో నిర్వహించిన గ్రామసభకు హాజరై, మాట్లాడారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామ అభివృద్ధికి పలు తీర్మానాలు చేశారు. కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరి ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టాన్, సెప్టెంబర్ 12 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టర్‌లో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా దవాకాన పర్యవేక్షకులు చెన్నకేశవతో కలిసి ప్రధానమంత్రి జన్ మన్‌లో భాగంగా ఒప్పంద పద్ధతిన మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా 5 గురు వైద్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో పీవీటీజీలు నివసిస్తున్న గ్రామాల్లో మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాల ద్వారా వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఆయా గ్రామాలకు వెళ్లి, ప్రజల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం సమీక్షించాలని, పోషకాహార లోపం, రక్తహీనత, బీపీ, మధుమేహంతో బాధపడుతున్న వారికి ప్రత్యేక సేవలు అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో వైద్య సేవలు

జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో అనుమానితుల రక్త నమూనాలు సేకరించి, తగు వైద్యం అందించాలని సూచించారు. 23వ తేదీ వరకు నిర్వహించే ఈ శిబిరాల కోసం కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. 12వ తేదీ వరకు జిల్లాలో 241 శిబిరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ఎంపికైన వైద్యులతో కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

కొనసాగుతున్న ఫీవర్ సర్వే

- ఇప్పటి వరకు 4,392 మంది జ్వరపీడితుల గుర్తింపు
- 88 మందికి డెంగ్యూ నిర్ధారణ

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 12 : మంచిర్యాల జిల్లాలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే కొనసాగుతున్నది. మారుమూల పల్లెలు, తండాలు, గూడెల్లో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఇంటింటా వివరాలు సేకరిస్తున్నారు. సర్వే నివేదికను నిత్యం హైదరాబాద్ వైద్య ఆరోగ్య శాఖకు పంపుతున్నారు. జ్వరం లక్షణాలు ఉన్న వారికి అవసరమైన వైద్య, ల్యాబ్ పరీక్షలు చేయడంతో పాటు, మందులను పంపిణీ చేస్తున్నారు.

సర్వే చేస్తున్న సిబ్బంది

జిల్లాలోని 17 పీహెచ్‌సీలు, 4 అర్బన్ హెల్త్ సెంటర్లు, 3 బస్తీ దవాఖానాలు, 121 సబ్ సెంటర్ల పరిధిలోని పట్టణాలు, గ్రామాల్లో వైద్య బృందాలు పర్యటిస్తున్నాయి. 32 వైద్య బృందాలను ఏర్పాటు చేయగా, ప్రతిటీంలో మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు ఉన్నారు. బాధితులకు అక్కడే ర్యాపిడ్ టెస్ట్ చేస్తారు. పాజిటీవ్ వస్తే పీహెచ్‌సీకి తరలించి, రక్త పరీక్షలు నిర్వహిస్తారు. అవసరమైన వైద్యచికిత్స అందిస్తారు. ఇప్పటి వరకు 4,392 మంది జ్వర పీడితులను గుర్తించారు. 2,07,142 కుటుంబాల్లో సర్వే నిర్వహించగా 6,47,713 మంది అనుమానితులకు పరీక్షలు చేశారు. వారికి మందులను అందించారు. అలాగే 88 మంది డెంగ్యూ జ్వరాల బారిన పడ్డారు. ఓ వైపు డెంగ్యూ, మరో వైపు సీజనల్ జ్వరాలతో ప్రభుత్వ దవాఖానలు కిక్కిరిసిపోతున్నాయి. గ్రామంలోని పరిసరాలు, బహిరంగ ప్రదేశాల్లో పిచ్చిమొక్కలు పెరిగి విషజ్వరాలకు ఆనవాళ్లుగా మారాయి. పట్టణాల్లో కూడా పారిశుధ్య లోపంతో జ్వరాల తీవ్రతకు కారణమవుతుండడంతో సంబంధిత అధికారులు పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దు

కాసిపేట : గ్రామస్తులతో మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వర్‌రావు

కాసిపేట, సెప్టెంబర్ 12 : పారిశుధ్య పనుల్లో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించవద్దని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు సూచించారు. కాసిపేట మండలం కొండాపూర్, తాటిగూడ, ధర్మారావుపేట గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పనులను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. పలు విషయాలపై అవగాహన కల్పించారు. డీపీవో వెంట డీఎల్‌పీవో షేక్ సర్దార్ అలీ, ఎంపీడీవో సత్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

కోటపల్లి, సెప్టెంబర్ 12 : గ్రామాల్లో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కోటపల్లి మండల ప్రత్యేకాధికారి వినోద్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని లింగన్నపేట, ఎదుల్లబంధం, పుల్లగామ గ్రామాలను సందర్శించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు శ్యామల, సమ్మయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం, సెప్టెంబర్ 12 : గ్రామాల్లో పారుశుధ్యం పాటించాలని మండల ప్రత్యేకాధికారి కల్పన, ఇన్‌చార్జి ఎంపీడీవో గుర్రం సత్యనారయణ కార్యదర్శులకు సూచించారు. దాంపూర్, బూర్గుపల్లి, ధర్మారం, ఖాజీపల్లి, భీమారంలో పారుశుధ్య పనులను పరిశీలించారు. వారి వెంట కార్యదర్శులు శ్రీనివాస్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, సెప్టెంబర్ 12 : అందుగుల పేట, పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులను మండల ప్రత్యేక అధికారి అనిత, ఎంపీడీవో రాజేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. వారి వెంట కార్యదర్శులు వీరేందర్, సురేశ్, విద్యాలత ఉన్నారు. అలాగే మండలంలోని చిర్రకుంట పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం, జ్వర సర్వేను సందర్శించారు.



కౌటాల ఎస్ఐకి వినతి పత్రం అందర్శుస్తున్న ఆదివాసీ నాయకులు

ఆదివాసుల ఆందోళన

కౌటాల/సిర్పూర్(టీ)/బెజ్జూర్/తిర్యాణి/ కెరమెరి, సెప్టెంబర్ 12 : జైనూర్ ఘటన నేపథ్యంలో ఆదివాసులు గురువారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు తీశారు. కౌటాల, సిర్పూర్(టీ), బెజ్జూర్, తిర్యాణి, కెరమెరి మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు. తహసీల్దార్లు, ఎస్ఐలకు వినతి పత్రాలు అందించారు. ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా 1950 తర్వాత జైనూర్‌కు వలస వచ్చిన ముస్లింలను ఏజెన్సీ ప్రాంతం నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల అరెస్టులను ఆపాలని కోరారు.

ఏచూరి మృతి తీరని లోటు

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 12 : భారత కమ్యూనిస్టు పార్టీ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న పేర్కొన్నారు. పట్టణంలో గురువారం పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు కోట శ్రీనివాస్, ముంజం శ్రీనివాస్, ఆనంద్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 12 : ఏచూరి మరణంపై ఏరియా కమిటీతో కలిసి సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దుర్గం దినకర్ సంతాపం తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

హాజీపూర్, సెప్టెంబర్ 12 : మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు మండలంలోని హాజీపూర్, గుడిపేట, రాపల్లి గ్రామాల్లో గురువారం హాజీపూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో ధర్మారాణి, వైద్యాధికారి లహరి, డాక్టర్ సాయి ప్రసన్న, సీహెచ్‌వో జయమేరి, హెచ్ ఈవో రఘుపతి, హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, హెల్త్ అసిస్టెంట్లు రమేశ్, శరత్, కార్యదర్శులు సాయి, మల్లేశ్, ఎన్ఎం సుజాత, సుహాసిని, ఆశ కార్యకర్తలు పద్మ, శ్యామల, రాజేశ్వరి, మానస, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

సిర్పూర్(టీ), సెప్టెంబర్ 12 : గణేశ్ చందా పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడిన సిర్పూర్(టీ) మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామానికి చెందిన దంద్రె విజయ్, దంద్రె మురళి, దంద్రె సాగర్, దంద్రె మిథున్, కామ్టె విజయ్, దంద్రె ఈశ్వర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కమలాకర్ తెలిపారు. వెంకట్రావ్‌పేట్ అంతర్రాష్ట్ర రహదారిపై గణేశ్ చందా పేరుతో కౌటల మండలం గుడ్లబోరి గ్రామానికి చెందిన హివార్కర్ శంకర్, దంద్రె బాలాజీని బెదిరించి, అక్రమంగా డబ్బు వసూలు చేశారు. ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

కన్నెపల్లి, సెప్టెంబర్ 12 : భీమిని మండలానికి చెందిన ముగ్గురు డీజే నిర్వాహకులను గురువారం భీమిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. గణపతి నిమజ్జనం సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, ముందస్తుగా బైండోవర్ చేసి పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

తాండూర్, సెప్టెంబర్ 12 : గణేశ్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని డీజే యజమానులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

లక్ష్యం పూర్తి చేయాలి

జైనూర్, సెప్టెంబర్ 12 : స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చిన లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏపీఎం సుజాతతో కలిసి ఐకేపీ సీసీలతో సమావేశం నిర్వహించారు. జైనూర్ ఐకేపీ పరిధిలో మండలంలో 538 స్వయం సహాయక సంఘాలకు రూ.22.33 కోట్ల రుణాలు అందేలా త్వరగా లీంకేజీ చేయాలని సూచించారు. మండలంలో నూతనంగా 32 స్వయం సహాయక సంఘాల గ్రూపులు ఏర్పాటు చేయాలని కోరారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రుణాల విషయంలో అధికారులు సీరియస్‌గా ఉన్నారని పేర్కొన్నారు. జైనూర్ ఐకేపీ ఏపీఎం సుజాత, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.

పాఠశాలలను మూసేయడం సరికాదు

నస్పూర్, సెప్టెంబర్ 12 : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు లేరనే సాకుతో ఏకోపాధ్యాయ పాఠశాలలను మూసివేయడం సరికాదని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 1600 పాఠశాలలను మూసివేయాలని సెక్రటరీ కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం దారుణమని తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు కార్పొరేట్ సంస్థల ఆర్థిక దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు.

నిందితులకు జరిమానా

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12 : గొడవ కేసులో లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని మోదెలకు చెందిన వేముల ఈశ్వరయ్య, తన కొడుకులు రమేశ్, రాకేశ్‌కు లక్షెట్టిపేట సీనియర్ సివిల్ జడ్జి రూ.30 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని ఎస్ఐ సతీశ్ గురువారం తెలిపారు. 2019, ఆగస్టు 4న మోదెలకు చెందిన బండి రాంచరణ్, తన తమ్ముడు తండ్రితో కలిసి ఇంటి వెనుకాల మూత్రశాలలు నిర్మిస్తున్నారు. ఆ సమయంలో వారిపై ఇంటి పక్కనే ఉన్న వేముల ఈశ్వరయ్యతోపాటు, కొడుకులు రమేశ్, రాఖేశ్, బంధువు వేముల మధు కట్టెలతో దాడిచేశారు. బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ మధుసూదన్‌రావు, దత్తాత్రి కేసు నమోదు చేశారు. కోర్టు పీసీలు సత్యనారాయణ, వేణు, లైసన్ ఆఫీసర్ దస్తగిరి సాక్షులను ప్రవేశపెట్టారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మధన్ మోహన్ సమక్షంలో నేరం రుజువు చేయడంతో సీనియర్ సివిల్ జడ్జి అర్చితా మారం రెడ్డి రమేశ్, రాకేశ్‌కు రూ.5వేల చొప్పున వేముల మధుకు రూ.20 వేల చొప్పున జరిమానా విధించారు. నిందితుల్లో ఒకరైన ఈశ్వరయ్య మృతిచెందాడు.

రుణాలు మంజూరు చేయాలి

తాండూర్, సెప్టెంబర్ 12 : ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు కలిగిన గిరిజన రైతులకు షరతులకు లోబడి రుణాలు అందించాలని తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం తహసీల్ కార్యాలయానికి వచ్చిన రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా కలిగిన రైతులకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ అవసరం లేకుండా నిజ ఆర్వోఎఫ్ఆర్ పట్టా చూసి రుణాలు ఇవ్వాలని ఐటీడీఏ పీవో చెప్పారన్నారు. అయినా కొన్ని మండలాల్లో బ్యాంక్ మేనేజర్లు అవగాహనా లోపంతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల కోసం రైతులను తహసీల్ కార్యాలయానికి పంపడం సరికాదన్నారు. ఐటీడీఏ పీవో ఉత్తర్వులను పాటించి, రైతులకు రుణాలు అందించాలని తెలిపారు.

అనుమానాస్పద మృతిగా కేసు

కాసిపేట, సెప్టెంబర్ 12 : కాసిపేట స్టేషన్ పరిధిలోని పెద్దనపల్లి గ్రామానికి చెందిన మూడేడ్ల కావ్య(26) అనారోగ్యంతో మృతిచెందగా, అనుమానస్పద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కావ్యకు 2019లో మూడేడ్ల సాయికిరణ్‌తో వివాహం జరిగింది. ఈ నెల 5న బెల్లంపల్లి దవాఖానలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. 8వ తేదీన ఇంటికి వెళ్లారు. 11వ తేదీన ఆరోగ్యం బాగోలేదని మంచిర్యాల మెడిలైఫ్ దవాఖానకు తీసుకెళ్లారు. కాగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తన చెల్లి మృతిపై అనుమానం ఉన్నదని కావ్య సోదరుడు ఐలవేణి సాయి రోహిత్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పత్తి, మిరప పంటల పరిశీలన

మందమర్రి రూరల్, సెప్టెంబర్ 12 : మందమర్రి మండలం అందుగులపేటలో గురువారం వ్యవసాయ విస్తరణ అధికారులు కనకరాజు, ముత్యం తిరుపతితో కలిసి మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి పంటలను పరిశీలించారు. ముడత నివారణకు సూచనలు చెప్పారు. వారి వెంట రైతులు హనుమంతరెడ్డి, ఆశిరెడ్డి, వెంకటరెడ్డి, మహేశ్ ఉన్నారు.

ఒకరిపై కేసు

చింతలమానేపల్లి, సెప్టెంబర్ 12 : మండలంలోని రణవెల్లి గ్రామానికి చెందిన జటోత్ దేవ్‌సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ తెలిపారు. రణవెల్లి జీపీ కార్యదర్శి అవుతారే మారుతీని అదే గ్రామానికి చెందిన జటోత్ దేవ్‌సింగ్ అసభ్య పదజాలంతో దూషించడంతోపాటు, విధులకు అడ్డుపడ్డాడు. ఈ మేరకు కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దాసరి వేణు పేర్కొన్నారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గురుకుల పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, వంటశాల, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ జారీ చేయాలి

తాండూర్, సెప్టెంబర్ 12 : మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన పోడు పట్టాలు కలిగిన రైతులకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ జారీ చేయాలని ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ పుల్గం తిరుపతి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు వినతిపత్రం సమర్పించారు. తిరుపతి, రైతులు మాట్లాడుతూ.. తమకు ప్రభుత్వం పోడు పట్టాలిచ్చిందని తెలిపారు. రైతుబంధు కూడా అందుతుందన్నారు. స్థానిక బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వారిలో ఏరుగటి ప్రేమలత, మేడి పోషక్క, ధొరై భీమక్క, బట్టు మొండయ్య, చేడి పార్వతి, అరికాల సత్తక్క ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గణేశ్ నిమజ్జనం

బెల్లంపల్లి, సెప్టెంబర 12 : బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మందమర్రి ఏరియా శాంతిఖని గని ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుల నిమజ్జనం గురువారం ఘనంగా నిర్వహించారు. పోచమ్మ చెరువు వరకు శోభాయాత్రగా వెళ్లారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు, మాజీ ఎంపీసీటీసీలు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, రక్షణాధికారి పీ రాజు పిట్ ఇంజినీర్ విద్యాసాగర్, బీఎం ఇన్‌చార్జి ముస్తఫా, వెంటిలేషన్ అధికారి పూర్ణచందర్, ఇంజినీర్లు ప్రవీణ్, రాంసాగర్, సంక్షేమాధికారి సత్యనారాయణ, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోండి

కాసిపేట, సెప్టెంబర్ 12 : విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యుత